తల్లుల చెంత జన జాతర..

- వనదేవతల దర్శనానికి తరలివచ్చిన భక్తులు
- మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు

సుల్తానాబాద్ రూరల్ : భక్తులతో కిటాకిటాలాడుతున్న నీరుకుళ్ల జాతర

ధర్మారం : జాతరలో కొబ్బరికాయ కొడుతున్న విప్ అడ్లూరి లక్ష్మణ్

ఓదెల, ఫిబ్రవరి 23: వనదేవతలు గద్దెలపై కొలువు దీరడంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. జాతర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. కొలనూర్‌లో దాదాపుగా 3లక్షలకు పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా వేశారు. ఎత్తు బెల్లం (బంగారం), ఎదురుకోళ్లు, తలనీలాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఎమ్మెల్యే విజయరమణారావు, ఎంపీపీ కునారపు రేణుకాదేవి, జడ్పీటీసీ గంట రాములు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. మడక, జీలకుంటకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మడకలో అమ్మవార్లను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దర్శించుకున్నారు.

కొలనూర్ జాతరను అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

కొలనూర్ జాతర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. మళ్లీ వచ్చే జాతర వరకు ఆవరణలో సీసీ వేయిస్తానని, ఇతర మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపారు. ఎమ్మెల్యేను పాలకవర్గ సభ్యులు సన్మానించారు. ఎమ్మెల్యే వెంట చైర్మన్ దేవిడి శ్యాంరెడ్డి, నాయకులు గోపగాని సారయ్యగౌడ్, అంతటి అన్నయ్యగౌడ్, గోపు నారాయణరెడ్డి, బైరి రవిగౌడ్, ఢిల్లీ శంకర్, గుండేటి ఐలయ్యయాదవ్, గుండేటి మధు, కొల్లూరి చందు, ఎస్పీ రాజయ్య గౌడ్, కుంచం మల్లయ్య తదితరులు ఉన్నారు.

ధర్మారం మండలంలో..

ధర్మారం,ఫిబ్రవరి23: ధర్మారం, నందిమేడారం, బొట్లవనపర్తి, దొంగతుర్తి,ఎర్రగుంటపల్లి, కటికెనపల్లి, కొత్తూరు,చామనపల్లి,నర్సింగాపూర్‌లో తల్లులను దర్శిం చుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ధర్మారంలో వనదేవతలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. ఉత్సవ కమిటి కన్వీనర్ మేడవేని తిరుపతి, సభ్యులు అడ్లూరికి స్వాగతం పలికారు.

జాతరకు రూ.50 వేల విరాళం

మండల కేంద్రంలోని సమ్మక్క జాతరకు ముదిరాజ్ సంఘం నాయకులు రూ.50 వేలు విరాళాలు అందిం చారు. సంఘం అధ్యక్షుడు మేడవేని తిరుపతి, ఉపాధ్య క్షుడు నూనె వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. నాయకులు నూనె సత్యనారాయణ, నూనె శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దంపతుల నిజాయితీ..

బొట్లవనపర్తిలో సమ్మక్క జాతరలో తాడూరి రఘు తన చేతి బంగారు ఉంగరం (అరతులం) పోగొట్టుకు న్నాడు. అదే జాతరకు వెళ్లిన ఖిలావనపర్తికి చెందిన పుల్లూరి వెంకటేవ్ దంపతులకు సమ్మక్క గద్దె వద్ద ఉంగరం దొరికింది. వారు ఉత్సవ కమిటి దృష్టికి తీసుకెళ్లి మైక్‌లో ప్రకటన చేయించారు. దీంతో బాధితుడు రఘు అక్కడికి చేరగా ఉంగరాన్ని అతనికి అందజేశారు. రఘు వారికి కృతజ్ఞతలు తెలిపారు. వెంకటేశ్ దంపతులను ఎంపీటీసీ మోతె సుజాత కనకయ్య అభినందించారు.

మొక్కులను చెల్లించుకున్న భక్తులు

సుల్తానాబాద్‌రూరల్,ఫిబ్రవరి 23: నీరుకుళ్ల, తొగర్రాయి, గర్రెపల్లి,నారాయణపూర్ గ్రామాల్లో జరుగుతున్న వనదేవతల జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. సుల్తానాబాద్ సీఐ జగదీశ్, ఎస్ఐలు విజేందర్, వినీత, భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శనరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమం లో ఎంపీపీ బాలాజీరావు, జాతర కమిటి చైర్మన్లు నర్సయ్య, బొల్లం లక్ష్మణ్, మూల హరీశ్, శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కోట స్వప్న-రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు కోట వీణా-రాజమల్లారెడ్డి, జూపల్లి సందీప్‌రావు, ఎంపీటీసీలు శ్రీలం శంకర్, పులి అనూష, రమేశ్, మాజీ సర్పంచ్‌లు, ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్ మండలంలో..

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి23 :పెగడపల్లి, మీర్జంపేట లో అమ్మవార్ల దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్యే విజయరమణారావు వన దేవ తలకు ఎత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. తహసీల్దార్ జాహెద్‌పాషా, ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ పాల్గొన్నారు.

పెద్దపల్లి మండలంలో..

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి23: హన్మంతునిపేట, తుర్కలమద్దికుంటలో అమ్మవార్లను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఎత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ బండారి స్రవంతి -శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, పెద్దపల్లి పీఏసీఎస్ చైర్మన్ మాదిరెడ్డి నర్సింహారెడ్డి, నాయకులు ఉన్నారు. హన్మంతునిపేటలో ఎమ్మెల్యే విజయరమణారావు వనదేవతలకు ఎత్తు బంగారం (బెల్లం) సమర్పించారు. చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే వెంట తమ్ముడబోయిన ఓదెలు యాదవ్, సందనవేణి రాజేందర్ యాదవ్ తదితరలున్నారు.

జూలపల్లి మండలంలో

జూలపల్లి, ఫిబ్రవరి 23 : అబ్బాపూర్, తేలుకుంటలో వన దేవతల జాతర భక్తుల ఆనందోత్సహాల మధ్య కొనసాగుతుంది. తేలుకుంటలో జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ దంపతులను జాతర ప్రాంగణంలో సన్మానించారు. జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు.

అమ్మవార్లకు అదనపు కలెక్టర్, ఆర్జీ-1 జీఎం పూజలు

ఫర్టిలైజర్ సిటీ/అంతర్గాం, ఫిబ్రవరి 23: గోలివాడ , జనగామలో అమ్మవార్లను అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్‌లాల్ దంపతులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జనగామలో అమ్మవార్లను గోదావరి ఒడ్డున సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ఆయన సతీమణి సేవాసమితి అధ్యక్షురాలు లక్ష్మీశ్రీని వాస్ అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. జీఎం దంపతులను జాతర కమిటీ సభ్యులు సన్మానించారు. ఇక్కడ కార్పొరేటర్ జన గామ కవిత సరోజని, ఎస్అండ్‌పీసీ సెక్యూరిటీ జూనియర్ ఇన్‌స్పెక్టర్స్ శ్రీనివాస్, ఉమేశ్ ఉన్నారు.

మూగ జీవికి ఎత్తు బెల్లం

మల్లికార్జున్‌నగర్‌కు చెందిన శనిగరపు లత మల్లేశ్ దంపతులు తమ పెంపుడు కుక్కపిల్లకు నిలువెత్తు బెల్లం అమ్మవార్లకు సమర్పించారు.

రామగుండం సీపీ ఏరియల్ సర్వే

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 23: మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాసులు పోలీసు బందోబస్తులో భాగంగా శుక్రవారం ఏరియల్ సర్వే చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా హెలికాప్టర్‌లో జాతరను పరిశీలించారు.

వన దేవతలకు మొక్కులు

కమాన్‌పూర్, ఫిబ్రవరి 23: గుండారం, పెంచికల్‌పేట గ్రామాల శివార్లలో సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

కాల్వశ్రీరాంపూర్ : బెలం బుట్టలతో ఎమ్మెల్యే, నాయకులు

ఫర్టిలైజర్‌సిటీ : అమ్మవార్లను దర్శించుకుంటున్న అదనపు కలెక్టర్

ఓదెల : అమ్మవార్లను దర్శించుకుంటున్న జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్

ఫర్టిలైజర్ సిటీ: కుక్కల పిల్ల ఎత్తు బంగారం తూకం వేస్తున్న లత-మల్లేశ్

అంతర్గాం: గోలివాడ జాతరలో భక్తుల రద్దీ

పెద్దపల్లి రూరల్ : హన్మంతునిపేట సమ్మక్క జాతరలో ఎత్తు బంగారం(బెల్లం) ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Smt Amula Bhagyalaxmi D/o Madunaiah R/o Peddampet H/o Rayadandi village of Anthergam Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

All that the part and parcel of open land to an extent of 1210.00 Square yards of land in Sy.No. 305 situated at Kundanpalli village of Anthergam Mandal of Peddapalli District bounded as under:

East : 15 Feet wide Road
West : Land of Sandavena Ramaiah
North : 30 Feet wide Road
South : Land of Vendor

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 6 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

FLAT FOR SALE

★ప్రజ్ఞాపూర్ కలింనగర్ హైవే ప్రక్కన తక్కువ బడ్జెట్‌లో Luxury అపార్ట్‌మెంట్‌లో Flats కలవు. Sft. 1010, బ్యాంకు లోన్ కలదు. రెడీ టు ఆక్యుపై. Ph: 9396910449.
NT-536

NAME CHANGE

★Sahanaz Fathima, D/o. Gous Moinoddin H.No. 6-4-111/1 Vidyanagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name & Father Name was changed as Mohammad Shahenaz Fathima D/o Mohammad Ghouse Mohiuddin.
NTK-317475

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పని చేయకున్నా సూపర్‌వైజర్‌కు జీతం చెల్లింపు

- సెలవులో ఉన్నా కార్యాలయ వాహనం వాడుకుంటున్న సీడీపీవో
- డీటీడబ్ల్యూవో విచారణలో వెల్లడి

మంథని, ఫిబ్రవరి 23: మంథని ఐసీడీఎస్ సీడీపీవో నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ పలు అక్రమాలకు పాల్పడుతున్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సుదీర్ఘ కాలంగా మంథనిలో సీడీపీవోగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ కార్యాలయాన్ని తన ఇష్టానుసారంగా మార్చుకొని అందిన కాడికి వెనుకేసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో సీడీపీవోపై పలువురు ఫిర్యాదు చేశారు. మంథని సీడీపీవో కార్యాలయంలో పని చేస్తున్న ఇద్దరు సూపర్‌వైజర్లు సీడీపీవోపై పలు అవినీతి, ఆరోపణలు చేస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారంటు ఆమె పని తీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. కలెక్టర్ విచారణకు డీటీడబ్ల్యూవో రవూఫ్‌ఖాన్‌ను ఆదేశించారు. ఈ విచారణలో పలు అక్రమాలు వెలుగు చూశాయి. మంథని సీడీపీవో ప్రాజెక్టు పరిధిలో పని చేస్తున్న స్వరూప అనే సూపర్‌వైజర్ 2023 ఏప్రిల్‌లో విధులకు హాజరు కాకున్నా ఆమెకు సీడీపీవో జీతం మంజూరుకు సహకరించినట్లు వెల్లడైంది. ఈ విషయంపై ఫిర్యాదు, విచారణ నేపథ్యంలో తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరోసారి నిబంధనలు ఉల్లంఘించి సదరు సూపర్‌వైజర్‌తో తిరిగి సంత కాలు చేయించినట్లుగా విచారణలో వెల్లడైంది. ఫిబ్రవరి 6 నుంచి మార్చి 4 వరకు సెలవు పెట్టిన సీడీపీవో ప్రభుత్వ వాహనాన్ని సైతం కార్యాలయానికి అప్పగించకుండా వ్యక్తిగత పనులకు వాడుకుం టుందనే ఆరోపణలున్నాయి. అంగన్‌వాడీలో ఏళ్ల తరుబడి పేరుకు పోతున్న అవినీతి అక్రమాలపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి కార్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కార్పొరేట్ సర్వే జీఎంకు సన్మానం

గోదావరిఖని, ఫిబ్రవరి 23: సింగరేణి కొత్త గూడెం కార్పొరేట్ కార్యాలయంలో సర్వే జీఎం పీఎస్‌కే రవి ఉద్యోగ విరమణ పొందనుండగా ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ సన్మానించారు. కార్యక్రమంలో పీవో చంద్రశేఖర్, ఏజెంట్లు చిలుక శ్రీనివాస్, సైదులు, లక్ష్మీనారాయణ, ఆంజనేయ ప్రసాద్, ప్రభాకర్, రాజం, శ్రీనివాస్, ధనలక్ష్మీ, సాంబశివరావు తదితరులున్నారు.

టీబీ రహిత జీపీల తనిఖీ

కమాన్‌పూర్, ఫిబ్రవరి 23:టీబీ రహిత గ్రామ పంచాయతీల అవార్డుల పంపిణీకి సదరు గ్రామాలను తనిఖీ చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం కమాన్‌పూర్ పరిధిలోని సిద్ధిపల్లి గ్రామాన్ని సందర్శించారు. టీబీ రహిత గ్రామ పంచాయతీ సర్టిఫికేషన్‌ను కావల్సిన మార్గదర్శకాల ప్రకారం ఎంపిక కోసం తనిఖీ చేయడం జరిగిందన్నారు. క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రభుత్వం వివిధ నిర్మూలన కార్యక్రమాలను చేపడుతూ ప్రోత్సాహకాలను అందిస్తున్నదని తెలిపారు.

నద్దినాలా భూముల్లో కట్టడాలు

- నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదులు

నద్దినాలా భూమిలో చేపట్టిన నిర్మాణం

మంథని, ఫిబ్రవరి 23: మంథని పట్టణానికి అనుకొని ప్రవహిస్తున్న బొక్కలవాగు పరీవాహక ప్రాంతమైన నద్దినాలా భూముల్లో కొందరు నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలున్నా ఖాతరు చేయడం లేదు. మంథని-కాటారం ప్రధాన రహదారిని అనుకొని ఉన్న ఈ భూమికి ఇప్పటికే లక్షల్లో డిమాండ్ ఉంది. ఈ రహదారి నాలుగు లైన్లు లేదా నేషనల్ హైవేగా మారే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో నద్దినాలా స్థలాన్ని కబ్జా చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సూరయ్యపల్లి క్రాసింగ్ సమీపంలో భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. డంప్ యార్డు స్థలంలో దాదాపు రెండు గుంటల స్థలంలో కొందరు తాత్కాలిక షెడ్లు వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నిర్మాణాలపై ఇప్పటికే అధికారులకు పలువురు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రధాన రహదారి పక్కనే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థలంలో భవనం నిర్మిస్తున్న వ్యక్తి మాట్లాడుతూ 2002లోనే అప్పటి ప్రభుత్వం మాకు ఈ స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. అన్ని అనుమతులతోనే తాను నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.

ఫిర్యాదులపై విచారణ నిర్వహిస్తున్నాం..

బొక్కలవాగు పరీవాహక ప్రాంతంలోని సర్వే నంబర్ 314లో నద్దినాలా భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నట్లు మాకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదులపై ఆర్ఐ, సిబ్బందిని పంపించి విచారణ సైతం నిర్వహించాం. నిర్మాణం చేపట్టిన సదరు వ్యక్తి మున్సిపల్ నుంచి ఇచ్చిన అనుమతి పత్రాన్ని సైతం చూపించారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి జరిపి చర్యలు తీసుకుంటాం.

-దండిగ రాజయ్య, తహసీల్దార్, మంథని

సమ్మక్క, శ్రీనృసింహ స్వామి దయతోనే ..

- రోడ్డు ప్రమాద ఘటన నుంచి క్షేమంగా బయట పడ్డాను
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం,ఫిబ్రవరి23: సమ్మక్క శ్రీనృసింహ స్వామి దయతో తాను రోడ్డు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు ఇటీవల ఆయన కారు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. శుక్రవారం దవాఖాన నుంచి డిశ్చార్జి అయిన తర్వాత లక్ష్మణ్ కుమార్ ధర్మారంలోని సమ్మక్క జాతరలో అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో తాను బతికి బయట పడతానని అనుకోలేదన్నారు. అమ్మవార్లు, ధర్మపురిశ్రీ లక్ష్మీనరసింహుడి చల్లనిచూపుతో బతికి బయట పడ్డానని చెప్పారు..

ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన

పెద్దపల్లి, ఫిబ్రవరి23: మెజీషియన్ డే సందర్భంగా ఇంద్రజాలికులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, పద్మ శ్రీ పీసీ సర్కార్ జయంతి సందర్భంగా పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి స్థానిక అమర్ చంద్ కల్యాణ మండపంలో మెజీషియన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మెజీషియన్లు చేసిన ఇంద్రజాల ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. రిక్రియేషన్ క్లబ్ ప్రతినిధులు, ఉమ్మడి జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ మేజిక్ రాజా, మల్లేశం, యతిరాజు పాల్గొన్నారు.

పుట్ట లింగమ్మ ట్రస్ట్ చేయూత

మంథని, ఫిబ్రవరి 23: మేడారం జాతర నేపథ్యంలో విధి నిర్వహణలో వివిధ డిపోల నుంచి మంథనికి వచ్చిన ఆర్టీసీ సిబ్బందికి పుట్ట లింగమ్మ ట్రస్ట్ చేయూతనందిస్తున్నది. జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సూచన మేరకు మంథనిలో ట్రస్ట్‌కు చెందిన విశ్రాంతి భవన్‌లో ఆశ్రయం కల్పించింది. వంద మందికి పైగా డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, సూపర్‌వైజర్లు వారం నుంచి ఇక్కడ ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు.శుక్రవారం వారు మాట్లాడుతూ మంథనికి వచ్చే ముందు ఎక్కడ ఉండాల్సి వస్తుందోనని ఆందోళన చెందామన్నారు. కానీ పుట్ట లింగమ్మ ట్రస్ట్ విశ్రాంతి భవనంలో అన్ని వసతులు సమకూర్చారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్, ట్రస్ట్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ నేత 'మాదడి'ని కలిసిన కొప్పుల

ప్రభాకర్‌రెడ్డితో మాజీమంత్రి కొప్పుల, పుట్ట మధు

మంథని రూరల్, ఫిబ్రవరి 23: బీఆర్ఎస్ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది మాదాడి ప్రభాకర్‌రెడ్డిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంథని నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న వారు సూరయ్యపల్లిలో ఉంటున్న ప్రభాకర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే చిల్లపల్లికి చెందిన బీఆర్ఎస్ నేత అక్కపాక సంపత్ తండ్రి ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. వెంట జడ్పీటీసీ తగరం సుమలతా శంకర్‌లాల్, నాయకులు ఏగోళపు శంకర్ గౌడ్, లింగయ్య, కనవేన శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు ఖరారు

రామగిరి, ఫిబ్రవరి 23: ఎస్జీఎఫ్‌టీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 29వ వరకు జడ్చర్లలోని మినీ స్టేడియంలో నిర్వహించనున్న అండర్-14 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఉమ్మడి జిల్లా జట్టును ఖరారు చేసినట్లు కార్యదర్శి కే రాంరెడ్డి, జిల్లా సెక్రటరీ కొమరోజ్ శ్రీనివాస్ తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 14న ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలు సెంటినరీకాలనీలోని జేఎన్‌టీయూ కళాశాల స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లా తరపున ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో పల్లె సాక్షిత్ రావు, సాధిక్, తాజొద్దీన్, వెంకట ప్రసాద్, కౌశిక్, అశ్రిత్, రక్షిత్, అఫ్రిద్, సిద్ధార్థ, అరవింద్, శివనాగ్, చరణ్ తేజ్, నవదీప్, ఈశ్వర ప్రసాద్, రాహుల్, శౌర్య, స్టాండ్ బై ప్లేయర్స్‌గా అత్యున్నానంద, హర్షిత్, లవన్, అజయ్ చంద్ర ఎంపికైనట్లు తెలిపారు.

సంఘాలు ఏర్పాటు చేసుకోండి

- నేరుగా పంట ఉత్పత్తులు అమ్ముకోండి
- పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

జూలపల్లి, ఫిబ్రవరి 23: 'మీరంతా సంఘటితంకండి.. సంఘాలు ఏర్పాటు చేసుకోండి..పంట ఉత్పత్తులను దళారులతో సంబంధం లేకుండా నేరుగా అమ్ముకోండి. ' అంటూ పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ రైతులకు సూచించారు. శుక్రవారం ఆయన జూలపల్లిలో పర్యటించారు. అరటి, పామాయిల్, దొండ, బీర, క్యాబేజీ, కాలిఫ్లవర్, టమాట తోటలను పరిశీలించారు. అనంతరం రైతులు, కూలీలతో మాట్లాడారు. ఏటా ఒకే రకం పంట వేయకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. నాబార్డు ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బాలికల ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. పదో తరగతిలో 100 శాతం ఫలితాలపై దృష్టిపెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెంట డీఏవో ఆదిరెడ్డి, హార్టీకల్చర్ ఆఫీసర్ జగన్‌మోహన్, ఏవో ప్రత్యూష, నేతలు లోక రవీందర్‌రెడ్డి, మెండె మల్లేశం, మల్లెత్తుల కుమార్, కొప్పుల మహేశ్, లోక జలపతిరెడ్డి ఉన్నారు.

రామగుండం బల్దియాకు రూ.100 కోట్లు మంజూరు

కోల్‌సిటీ, ఫిబ్రవరి 23: రామగుండం కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నిధులు కావాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్యమంత్రికి విన్నవించారు. తొలుత టీయూఎఫ్ఐడీసీ నుంచి కార్పొరేషన్‌కు రూ.50 కోట్లు సీఎం మంజూరు చేశారు. సుందరీకరణ పనులు చేపట్టడానికి మరో రూ.50 కోట్లు అవసరం ఉంటుందని మరోసారి ఎమ్మెల్యే కోరగా సీఎం స్పందించి మరో రూ.50 కోట్లు కూడా మంజూరు చేశారు. నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. తిప్పారపు శ్రీనివాస్, పాత పెల్లి ఎల్లయ్య, మడిపల్లి మల్లేశ్, కొప్పుల శంకర్, విజయ్, మాలెం మధు పాల్గొన్నారు.

జనగామ ఆలయ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి

గోదావరిఖని శివారు గోదావరి తీరాన నిర్వహిస్తున్న సమ్మక్క జాతరకు వచ్చే ఆదాయం నుంచి 30 శాతం జనగామలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కేటాయించాలని బీఆర్ఎస్ నాయకులు తోకల రమేశ్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అర్కుటి శంకర్, తుంగపిండి లింగస్వామి, రవీందర్, భూమయ్య, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

నెగ్గిన అవిశ్వాసం

ముత్త